ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 08.11.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశం నేషన్ ఫస్ట్ భావనతో పనిచేసినప్పుడు అభివృద్ధిలో కొత్త శిఖరాలను చేరుకుంటుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

2. దేశం కోసం త్యాగాలు చేసిన అమరవీరులు, యుద్ధ వీరులకు షెరతాంగ్ యుద్ధ స్మారకం ఘనమైన నివాళిగా నిలుస్తుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

3. యువత అద్వానీ వ్యక్తిత్వం, జీవితం నుండి ప్రేరణ పొందాలని బిజెపి అధ్యక్షుడు నితిన్ నబిన్ పిలుపునిచ్చారు.

4. దీపావళి పండుగను దేశవ్యాప్తంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటున్నారు.

NEW PM DIWALI BASTAR

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో భద్రతా బలగాలతో కలిసి దీపావళి వేడుకలు జరుపుకున్నారు. భద్రతా సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగిస్తూ....నక్సలిజం, మావోయిస్టు ఉగ్రవాదంపై దశాబ్దాలుగా సాగుతున్న పోరాటంలో దేశం విజయం సాధించిన కారణంగా ఈ దీపావళి ఎంతో ప్రత్యేకమైనదని పేర్కొన్నారు. దేశ చరిత్రలో తొలిసారిగా ప్రతి జిల్లా నక్సలిజం నుండి విముక్తి పొందిందని, కోట్ల మంది పౌరులు నక్సలిజం భయం నుండి

బయటపడ్డారని తెలిపారు. దీనిని అసాధారణమైన విజయంగా అభివర్ణిస్తూ...ఎంతో మంది ధైర్యవంతులైన భద్రతా సిబ్బంది కృషికి ఈ ఘనత దక్కుతుందని కొనియాడారు.

S/B - PM MODI

దేశం 'నేషన్ ఫస్ట్' భావనతో పనిచేసినప్పుడు శాంతిభద్రతలు చేకూరడమే కాకుండా దేశం అభివృద్ధిలో కొత్త శిఖరాలను చేరుకుంటుందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. గత పన్నెండేళ్లలో దేశం నక్సలిజం, వేర్పాటువాదంపై విజయం సాధించడమే కాకుండా, పేదరిక నిర్మూలన పోరాటంలోనూ గణనీయమైన పురోగతి సాధించిందని అన్నారు. ఒకవైపు 50 కోట్ల మందిని తీవ్ర పేదరికం నుండి బయటపడేస్తే, మరోవైపు దేశంలో నక్సల్ హింసకు తెరపడిందని ప్రస్తావించారు.

S/B - PM MODI

కాగా, బస్తర్‌లోని కరంపూర్ వద్ద ఉన్న సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ భద్రతా క్యాంప్‌ను ప్రధానమంత్రి సందర్శించారు.

NSD

REV. DAY-RAJNATH SINGH VISITS SIKKIM

దేశంలోని యుద్ధ స్మారకాలు యువతరానికి ఎంతో స్ఫూర్తినిస్తాయని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈరోజు సిక్కింలోని షెరతాంగ్ యుద్ధ స్మారకం వద్ద సైనికులను ఉద్దేశించి రాజ్ నాథ్ సింగ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న సైనికులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. దేశ ప్రజలు ప్రశాంతంగా దీపావళి పండుగను జరుపుకుంటున్నారంటే... అందుకు సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తున్న సాయుధ దళాలే కారణమని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. భద్రతా బలగాల ధైర్యసాహసాలను, త్యాగాలను మంత్రి కొనియాడారు. దేశం కోసం అత్యున్నత త్యాగాలు చేసిన అమరవీరులు, యుద్ధ వీరులకు షెరతాంగ్ యుద్ధ స్మారకం ఘనమైన నివాళిగా నిలుస్తుందని రాజ్ నాథ్ సింగ్ చెప్పారు.

NSD

BJP - ADVANI

బిజెపి సీనియర్ నాయకులు, భారతరత్న లాల్ కృష్ణ అద్వానీ 100వ జన్మదినాన్ని పురస్కరించుకుని న్యూఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి అధ్యక్షుడు నితిన్ నబిన్ ఈరోజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజకీయంలో అత్యంత అవసరమైన గౌరవం, సమగ్రత, వంటి విలువలను అలవరచుకోవడానికి యువత అద్వానీ వ్యక్తిత్వం, జీవితం నుండి ప్రేరణ పొందాలని పిలుపునిచ్చారు. 'దేశమే ప్రథమం' అనే నినాదంతో అద్వానీ దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు నిశ్చయించుకున్నారని తెలిపారు. అటల్ బిహారీ వాజ్‌పేయి, లాల్ కృష్ణ అద్వానీల పట్టుదల, అంకితభావం, నాయకత్వం కారణంగానే బిజెపి విస్తరించి దేశవ్యాప్తంగా ఎదిగిందని, ఆ నిరంతర ప్రయాణాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు.

S/B – NITIN NABIN

NSD

DAY PM-ADVANI ARTICLE

భారతీయ జనతా పార్టీ కి 'దేశమే ప్రథమం' అనే సూత్రంపై ఆధారపడిన స్పష్టమైన పునాదిని లాల్ కృష్ణ అద్వానీ అందించారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. మాజీ ఉప ప్రధాని, బిజెపి పితామహుడు అద్వానీ జన్మదినం కారణంగా ప్రముఖ దినపత్రికల్లో రాసిన వ్యాసంలో, ఆయనను ఓ నాయకుడిగా ప్రత్యేకంగా నిలిపినవి కార్యాచరణపై ఆయనకు ఉన్న స్పష్టత, మేధస్సుతో పాటు దశాబ్దాలుగా రాజకీయ వర్గాలు ప్రచారం చేసిన సూడో-సెక్యులరిజాన్ని ఆయన సవాలు చేసిన తీరు అని నరేంద్రమోదీ పేర్కొన్నారు. బిజెపి అధ్యక్షుడిగా అద్వానీ పదవీకాలంలోనే 1989లో కాంగ్రెస్ స్థానాలు 400 నుండి 200 కంటే కిందకు తీవ్రంగా పడిపోయాయని, 1996లో బిజెపి తొలిసారిగా అతిపెద్ద ఏకైక పార్టీగా అవతరించిందని నరేంద్ర మోదీ కొనియాడారు.

దేశంలో అత్యంత సుదీర్ఘకాలం పనిచేసిన హోం మంత్రుల్లో ఒకరైన అద్వానీ, భద్రతా వ్యవస్థను బలోపేతం చేశారని, భద్రతా సిబ్బంది జీవితాలను మెరుగుపరచడానికి కృషి చేశారని, దేశానికి కఠినమైన ఉగ్రవాద నిరోధక చట్టం లభించేలా చూశారని పేర్కొన్నారు. అద్వానీ తన జీవితంలో వందవ సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న తరుణంలో, ఆ సీనియర్ నాయకుడికి ఆరోగ్యం ప్రసాదించాలని, ఆయన ఎల్లప్పుడూ చేసినట్లే అందరికీ స్ఫూర్తినిస్తూనే ఉండాలని కోరుకుంటున్నట్లు నరేంద్ర మోదీ తెలిపారు.

NSD

IITF 2026

న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఈ నెల 13వ తేదీన 45వ ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్ ప్రారంభం కానుంది. 14వ తేదీ నుంచి 27వ తేదీ వరకు ఈ ప్రదర్శన కొనసాగనుంది. ఈ ఏడాది వికాస్ భౌర్ విరాసత్ అనే ఇతివృత్తంతో ఈ వాణిజ్య ప్రదర్శన నిర్వహిస్తారు. ఈ ప్రదర్శనలో బీహార్, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ భాగస్వామ్య రాష్ట్రాలుగా, అస్సాం, ఢిల్లీ, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ ప్రత్యేక రాష్ట్రాలుగా పాల్గొంటున్నాయి. దేశవ్యాప్తంగా 32 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో పాటు 55 కేంద్ర ప్రభుత్వ శాఖలు, సంస్థలు, బ్యాంకులు ఈ ప్రదర్శనలో పాల్గొంటాయి.

NSD

DIWALI WISHES

వెలుగుల పండుగ దీపావళిని దేశవ్యాప్తంగా, విదేశాల్లోనూ ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. కష్టాలు తొలగి ఆనందమయమైన, సుసంపన్నమైన జీవితం దీపావళితో ప్రారంభమవుతుందని రాష్ట్రపతి పేర్కొన్నారు.

చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అసత్యంపై సత్యం సాధించిన విజయానికి దీపావళి ప్రతీకగా నిలుస్తుందని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు.

దీపావళి వెలుగులు దేశమంతటా ప్రకాశిస్తాయని, చీకటిని అధిగమించాలనే దృఢ సంకల్పానికి ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుందని ప్రధానమంత్రి చెప్పారు.

NSD

PETROLEUM

దేశవ్యాప్తంగా, కర్ణాటక సహా ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలు సరఫరా చేస్తున్న ఈ–20 పెట్రోల్.. నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగానే ఉందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. మూడు ప్రభుత్వ రంగ చమురు సంస్థలు సరఫరా చేస్తున్న ఈ–20 పెట్రోల్... బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నిర్దేశించిన ఐఎస్ 17021 ప్రమాణాలకు అనుగుణంగా ఉందని తెలిపింది. రాష్ట్రంలోని కొన్ని పెట్రోల్ బంకుల్లో ఇంధనంలో ఇథనాల్ శాతం అధికంగా ఉందన్న కర్ణాటక ప్రభుత్వ వాదనలను మంత్రిత్వ శాఖ తోసిపుచ్చింది. దేశవ్యాప్తంగా 27 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో సేకరించిన 893 ఇంధన నమూనాలు నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

NSD

CANCER

క్యాన్సర్ చికిత్సకు ఉపయోగించే 137 రకాల మందుల ధరల తగ్గింపు రేపటి నుంచి అమలులోకి వస్తుంది. ఆయా ఔషదాల తయారీ సంస్థలు ధరలను గరిష్ఠంగా సుమారు 96 శాతం వరకు తగ్గిస్తాయి. దీనివల్ల వినియోగదారులకు ఏటా 3 వేల 502 కోట్ల రూపాయల వరకు ఆదా అవుతుందని అంచనా. ఈ ఔషదాల పై జాతీయ ఔషధ ధరల నియంత్రణ సంస్థ ట్రేడ్ మార్జిన్లను పరిమితం చేసినట్లు కేంద్ర రసాయనాల ఎరువుల మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

NSD

BADMINTON - TELANGANA INDIA CHALLENGE

తెలంగాణ ఇండియా ఇంటర్నేషనల్ ఛాలెంజ్ 2026 పోటీలలో భారత్‌కు చెందిన బ్యాడ్మింటన్ ఆటగాళ్లు తుషార్ సువీర్, రక్షిత రామ్‌రాజ్ పురుషుల, మహిళల సింగిల్స్ టైటిళ్లను ఈరోజు కైవసం చేసుకున్నారు. ఈ పోటీల్లోని ఐదు టైటిళ్లలో మూడింటిని భారత్ గెలుచుకుంది. పురుషుల డబుల్స్ ఫైనల్లో టాప్ సీడ్ జోడీ కృష్ణప్రసాద్ గారగ, పృథ్వీ కృష్ణమూర్తి రాయ్ 21-12, 21-18 తేడాతో తోటి భారత జోడీ సాయి ప్రతీక్ కె, రూబన్ కుమార్ రేతినసబాపతిపై విజయం సాధించి టైటిల్‌ను సొంతం చేసుకున్నారు.

NSD

IMD WEATHER

తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాల్లో రేపటి వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ పేర్కొంది. రాగల రెండు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్, కేరళ, మాహే ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన పరిస్థితులు కొనసాగుతాయని వాతావరణ శాఖ తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లో రేపటి వరకు ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది.

NSD

GAURAV **DP I**

08.11.2026

FUR. REV. PM DIWALI BASTAR

Prime Minister Narendra Modi today celebrated Diwali with the brave security personnel in Bastar, Chhattisgarh. Addressing the security personnel, Mr Modi said that this Diwali is special as the country has won its decades-long battle against Naxalism and Maoist terror. He said, for the first time, every district in the country is free from Naxalism and crores of citizens have now overcome the fear of Left Wing Extremism. Mr Modi

described it as an extraordinary achievement and credited millions of brave security personnel for their contribution.

(**Byte - Narendra Modi)**

Prime Minister recalled that, at one point, more than 230 districts across nearly 20 states were affected by Naxalism. He said that large parts of the country, including Bihar, Maharashtra, Odisha, Uttar Pradesh, Madhya Pradesh and Chhattisgarh, were affected by this menace. Mr Modi highlighted that between 2004 and 2013, the number of security personnel martyred every year was higher than the number of Naxalites killed. He said that the governments at the time treated Naxalism as an incurable disease and failed to address the issue. Mr Modi highlighted for the first time in 47 years, not a single CRPF jawan has lost his life on duty in the past year. Prime Minister said, this is a victory for the country's right policies and strong resolve.

(**Byte - Narendra Modi)**

The Prime Minister said that security personnel have made countless sacrifices for the unity and integrity of the nation. He expressed gratitude to every personnel of the CRPF, CoBRA, BSF, ITBP, SSB, IRB, state police forces, Bastar Fighters and special forces, including women commandos, for their invaluable service to the nation. Mr Modi said that, guided by the spirit of service, the government has transformed the lives of people in Naxal-affected areas. He said that as a result of these efforts, even those who had suffered due to Naxalism came forward to extend their support to the government and security forces.

(**Byte - Narendra Modi)**

The Prime Minister said when the country works with the spirit of Nation First, peace and security are ensured and the nation reaches new heights of development. Mr Modi said that over the past twelve years, the country has not only won the battle against Naxalism and separatism but has also made significant progress in the fight against poverty. He highlighted that, on the one hand, 50 crore people have been lifted out of extreme poverty, while, on the other hand, Naxal violence has come to an end in the country.

<><>DIPENDRA/ANUPAM/1301 HRS

GAURAV::CR DP-I 08.11.2026

REV. DAY-RAJNATH SINGH VISITS SIKKIM

Raksha Mantri Rajnath Singh has said that the war memorials would certainly encourage the young generation of the

country. He was addressing the army personell at Sherathang War Memorial in Sikkim today. The Raksha Mantri celebrated Diwali with army men deployed in the area. Recalling the valour of the security forces, he said that if the nation is peacefully celebrating Diwali, it is because of the forces. He also said that the Sherathang War Memorial is the ample tribute to the martyrs and War heroes who made Supreme sacrifices for the nation. Army Chief Dhiraj Seth and senior army officers also accompanied him during the visit.

MANAS PRATIM SARMA,NATHULA/WHATSAPP/MAIL/1042 HRS

GAURAV DP-I 08-11-2026

BJP-ADVANI

BJP President Nitin Nabin today participated in a programme at the party headquarters in New Delhi to mark the 100th birthday of veteran BJP leader Bharat Ratna Lal Krishna Advani.

Speaking on the occasion, Mr Nabin said, the younger generation should draw inspiration from the personality and life of Mr Advani to imbibe the values of dignity, integrity, and sensitivity that are essential in politics. He said, with the the motto of nation first, Mr Advani resolved to take the country forward. The BJP president said, it is because of the determination, dedication and leadership of Atal Bihari Vajpayee and Lal Krishna Advani that the party has grown and expanded across the country and Prime Minister Narendra Modi is carrying that continuous journey forward.

(BYTE : NITIN NABIN)

Mr Advani's daughter Pratibha Advani and several party leaders attended the event. A puja and havan was also organised at the programme and it was followed by the screening of a 20-minute video highlighting key speeches and episodes from Mr Advani's life.

<><>ANUPAM/DIPENDRA/1219 HRS

GAURAV DP I

08.11.2026

DAY PM-ADVANI ARTICLE

Prime Minister Narendra Modi has said, Lal Krishna Advani gave the Bharatiya Janata Party BJP a clear foundation rooted in the principle of Nation First. **In an articles in leading dailies, on the former Deputy Prime Minister and BJP patriarch who turns 99 today, Mr Modi said, two qualities set Mr Advani apart as a leader, his ideological clarity and intellectual sharpness, and the manner in which he challenged the pseudo-secularism propounded by a large section of the political class for years.**

Mr Modi credited Mr Advani's tenures as BJP president with the Congress falling sharply from 400 seats to below 200 in 1989 and the emerging as the single largest party for the first time in 1996.

Recalling the 1991 Lok Sabha elections, Mr Modi said, Mr Advani contested from two seats, one of them was Gandhinagar. The Prime Minister said, he had helped prepare Mr Advani's nomination papers and assisted in the campaign. He said, as one of the country's longest-serving home ministers, Mr Advani strengthened the security apparatus, worked to improve the lives of security personnel and ensured the country got a tough anti-terror law. Mr Modi described the Somnath-to-Ayodhya Rath Yatra of Mr Advani as an iconic moment that changed Indian society for the better. Beyond politics, the tribute highlighted Mr Advani's simplicity and probity.

Mr Modi said, as Mr Advani enters the hundredth year of his life, he pray that the veteran leader be blessed with good health and continues to inspire all as he has always done.

<><>ANUPAM/1401 HRS

SHUKLA EP-II 08.11.2026

BADMINTON-TELANGANA INDIA CHALLENGE

Indian shuttlers Tushar Suveer and Rakshitha Ramraj clinched the men's and women's singles titles, at the Telangana India International Challenge 2026 today.

India won three of the five titles. The top-seeded men's doubles pair of Krishna Prasad Garaga and Pruthvi Krishnamurthy Roy also claimed victory, defeating compatriots Sai Pratheek K and Ruban Kumar Rethinasabapathi 21-12, 21-18.

In the men's singles final, sixth seed Tushar defeated compatriot Bharat Raghav 15-21, 21-18, 21-19.

Top seed Rakshitha also emerged victorious in the women's singles final, beating ninth seed Rujula Ramu 16-21, 21-15, 21-14.

India narrowly missed out on a fourth title when Sathish Kumar Karunakaran and Ashwini Ponnappa lost the mixed doubles final to Russia's Rodion Alimov and Alina Davletova 19-21, 21-11, 21-13.

Japan's Mei Sudo and Mai Tanabe won the women's doubles title, defeating Thailand's Phattharin Aiamvareesrisakul and Sarisa Janpeng 21-11, 21-11.

<><>BAIG/IANS/NET/1619 HRS

GAURAV DP-I 08-11-2026

DAY IMD WEATHER

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Tamil Nadu, Puducherry and Karaikal till tomorrow. The Met Department said that thunderstorms and lightning conditions will continue over Andhra Pradesh Kerala and Mahe during the next two days. The Weather Agency predicted strong surface winds ae likely to prevail over Andhra Pradesh till tomorrow. Meanwhile, air quality in Delhi-NCR continues to remain in the very poor category. According to the Central Pollution Control Board, Delhi recorded an Air Quality Index (AQI) of 379 at 1 PM today.

<><>SAMARTH/1332 HRS

IITF 2026

The 45th edition of India International Trade Fair (IITF) will be inaugrated on 13th of this month at Bharat Mandapam in New Delhi. The fair will commence on the 14th of this month and run until 27th of this month. This year the theme of the fair is **Vikas aur Virasat.** For this edition of the IITF, Bihar, Maharashtra, Rajasthan, and Uttar Pradesh are the partner states, while Assam, Delhi, Jharkhand, and West Bengal are the focus states. A total of 32 States and Union Territories from across the

country will participate in the 14 day-long event. Additionally, 55 central ministries, government departments, public sector undertakings, and banks will also take part. On the international front, representatives from 12 countries including Thailand, Iran, Ghana, Nepal, Afghanistan, the United Arab Emirates, Türkiye, China, Sri Lanka, Bangladesh, and Tunisia-will host their own pavilions. More than 3,500 exhibitors from India and abroad will showcase their products and services.

The first five days of the fair are reserved exclusively for business visitors, while it will open to the general public starting from 19th of this month. Ticket prices for business days will be at 500 rupees and for general days, the ticket price is 100 rupees for adults and 50 rupees for children. For weekends and gazetted holidays, the ticket price is set at 200 rupees for adults and 100 rupees for children. Meanwhile, entry is free for senior citizens and persons with disabilities on regular days. General visitors can enter the fair through Gate No. 3 and 4 on Bhairon Road and Gate No. 6 and 10 on Mathura Road.

PETROLEUM MIN- E20 CLARIFICATION with V/C

The Ministry of Petroleum and Natural Gas has reaffirmed the claim that E20 petrol supplied by public sector oil marketing companies (OMCs) across the country, including Karnataka, conforms to the prescribed quality standards. It noted that E20 petrol supplied by the three OMCs conforms to IS 17021, the Bureau of Indian Standards specification for ethanol-blended motor gasoline. The Ministry rejected the claims of Karnataka Government that fuel sold at certain retail outlets in the state contains excessive ethanol. **A Report :**

(V/C ANUPAM)

The Ministry said that 893 samples collected across 27 States and Union Territories, including 56 from Karnataka, meet the prescribed specifications. The Ministry added that all 56 samples tested in Karnataka conform to IS 17021 specifications, with ethanol content ranging from 19 to 20 per cent. Earlier, the three oil marketing companies, Indian Oil Corporation, Bharat Petroleum Corporation and Hindustan Petroleum Corporation, had clarified that the claims, as reported, were not supported by tests conducted in accordance with the prescribed statutory and

technical procedures. In view of the concerns raised, the three OMCs have requested the Karnataka Government to share the complete sampling documentation, outlet-wise laboratory reports and details of the test methodology adopted for the reported findings. The Ministry of Petroleum and Natural Gas said that the OMCs maintain established quality assurance systems across their supply and distribution networks to ensure that blended fuel meets the applicable BIS specifications before reaching consumers. With VISHNU AND ANAND, ANUPAM MISHRA, AKASHVANI NEWS, DELHI.

DIWALI CELEBRATION

Diwali is being celebrated with great enthusiasm and fervour across the globe, alongside India, with people from different communities coming together to mark the festival of lights. News of Diwali festivities is pouring in from different parts of the world, reflecting the festival's growing global appeal.

In Paris, the Swami Vivekananda Cultural Centre celebrated Diwali by presenting the timeless story of the Ramayana through an engaging performance combining storytelling and paper-bag puppetry.

The performance, staged by acclaimed storyteller and artist Usha Venkataraman, brought the Indian epic to life for an international audience. Narration and songs in Tamil, Hindi, Marathi, English and Telugu highlighted India's rich linguistic and cultural diversity, while conveying Diwali's message of the triumph of light over darkness and good over evil.

The cultural centre functions under the aegis of the Indian Council for Cultural Relations and promotes Indian art, heritage and intercultural dialogue across the world.

Meanwhile, Diwali greetings have been pouring in from world leaders and diplomats ahead of the celebrations.

UAE Vice President Sheikh Mohammed bin Rashid Al Maktoum extended his wishes to people celebrating Diwali in the UAE and around the world through a socia lmedia post.